# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE :** Mulkalpally **MANDAL :** Gadwal **DISTRICT :** Jogulamba Gadwal [D]

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

**&**

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | M. Praveen Kumar | 20033024405056 | B.com (CA) III rd year |
| 2 | C. Yashoda | 20033024441013 | B.Sc III rd year |
| 3 | T. Kavitha | 20033024129069 | B.A (HEP) E/M |
| 4 | B. Chakravarthi Naidu | 20033024129526 | B.A (HEP) E/M |
| | | | |

SUPERVISOR :

Sri. J. Bikya Naik :
(College Coordinator)

Sri. M H Nagabhushanam :
(Dist Coordinator)

Principal
Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

M.A.L.D. Govt. ... College
GADWAL - 509 125


# 1. భౌగోళిక నైసర్గిక స్వరూపం :-


మా గ్రామం ములకలపల్లి గ్రామం. జోగులాంబ గద్వాల జిల్లా. తెలంగాణా రాష్ట్రం. మా యొక్క గ్రామంలో మొత్తం సుమారు 1254 మంది. ఇందులో మహిళలు, స్త్రీలు ఎక్కువగా ఉన్నారు. పురుషులు చాలా తక్కువగా ఉన్నారు. మా యొక్క గ్రామానికి తూర్పున తెలుగోని పల్లె గ్రామం. పశ్చిమ దిశన తూరోని పల్లి గ్రామం. అలాగే ఊరికి ఉత్తరాన కృష్ణనది కలదు. అలాగే గ్రామానికి చుట్టూ కూడా పంట భూములు ఎన్నో ఉన్నాయి. మా యొక్క గ్రామంలో 2 వీధులు కలవు. ఒకటి ప్రధానవీధి రెండవది కింది వీధి. మా యొక్క గ్రామంలో జలవనరులు చాలా ఉన్నాయి. అలాగే రకరకాల కులాలు, మతాల ప్రజలు నివాసిస్తు ఉంటారు.

మా యొక్క గ్రామం గద్వాలకు 5 నుండి 6 కి.మి. దూరంలో కలదు. మా గ్రామం పూర్వం 3 గ్రామాలకు పంచాయితీ నిలయంగా ఉండేది. కేవలం ఇప్పుడు 2 గ్రామాలకు మాత్రమే గ్రామ పంచాయితీగా ఉంది. మా గ్రామానికి బస్సు సౌకర్యం కలదు కాని అది ప్రతిరోజు ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి మాత్రమే వస్తుంది.


ఆటోలు ఉన్న కూడా సరిగ్గా ప్రయాణించక పోవడం వలన మా ఊరి యొక్క విద్యార్థులు (గద్వాలలో చదివేవారు) మా గ్రామానికి నడుచుకుంటూ వస్తారు. ఏదైనా ప్రమాదం అంటే ఏ వాహనం కూడా అందుబాటులో ఉండదు. మా గ్రామంలో చదువుకున్న వారు చాలా మంది ఉన్న కూడా నిరుద్యోగం చాలా ఉంది. నిరక్షరాస్యులు కూడా చాలా మంది ఉన్నారు. ఇంట్లో పరిస్థితులు లేక చదువుని మధ్యలో ఆపేసిన వారు చాలామంది ఉన్నారు.

మా గ్రామంలో చాలా రకాల వ్యవసాయ భూములు ఉన్నాయి. మా ఊర్లో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు చాలా సమస్యలు ఉన్నాయి. రోడ్డు నిర్మాణం చాలా నాసిరకంగా ఉంది. అనేక రకాల, కుల వృత్తుల వారు నేటికి కూడా ఉన్నారు. చాలా మంది ప్రజలు వేరే పట్టణాలకు వలస వెళ్ళిన వారు కూడా ఉన్నారు. ఊరు చుట్టూ కొండలు గుట్టలు కలవు. పంటలు, తోటలు ఎన్నో మా గ్రామం చుట్టూ ఉన్నాయి. చూడటానికి గ్రామం చిన్నగా ఉన్నా మా గ్రామంలో మొత్తం 266 ఇండ్లు కలవు. మా గ్రామం యొక్క మధ్యలో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం ఉంది. మా గ్రామంలో మసీదు కూడా కలదు. ఇది మా గ్రామం యొక్క భౌగోళిక నైసర్గిక స్వరూపం















తొలగు కలుపులు.

⇒ చేపల పెంపకానికి చెరువును వేలం వేస్తారు. కొన్ని నెలల తర్వాత చేపలను అమ్ముకుంటారు

⇒ కుంటలు అంటే మా గ్రామంలో ఉన్న ఒకే ఒక్క కుంట రామప్పకుంట ఇది పూర్వం ఉండేది కానీ ఇప్పుడు దానిని మొత్తం మట్టితో కప్పి వ్యవసాయ భూమిగా మార్చారు

⇒ బావులు మా గ్రామంలో చాలానే ఉన్నాయి వాటి ద్వారా కూడా రైతులు పంటలను పండిస్తున్నారు బావులకి పెద్ద పేర్లు కలవు అవి:= చెంగలువాయి, క్రిష్ణారెడ్డి బావి, వెంకటాపుల బావి ఇలా రకరకాలైన పేర్లు కలవు.

⇒ మా గ్రామంలో రెండు బోరు బావులు కలవు వాటి నుండి ప్రజలు త్రాగడానికి నీటిని తెచ్చుకుంటారు ఇవి కాని పాడు అయితే చాలా కష్టం అవుతుంది అందుకు ప్రజలు చాలా జాగ్రత్తగా నీటిని పొదుపుగా వాడుకుంటారు.

## ii) వనరులు:=

* కొండలు, గుట్టలు, బంజారు భూములు, అడవులు, వ్యవసాయ యోగ్యమైన భూమి, గ్రామ ఉమ్మడి భూములు, నివాస ప్రాంతాలు:=

⇒ మా గ్రామంలో ఒకే ఒక్క కొండ ఉంది దానిని అంతప్ప అని అంటారు.

⇒ గుట్టలు కూడా చాలానే ఉన్నాయి వాటి నుండి మట్టిని ఇతర గ్రామాలకు రవాణా చేస్తుంటారు

⇒ మా యొక్క గ్రామంలో బంజారు భూములు చాలా ఉన్నాయి వాటిలో రకరకాల పంటలను పండిస్తున్నారు

⇒ అడవులు మా యొక్క గ్రామంలో లేవు. కాని కురవప్ప పొలాలను అడవి అని చెప్పుకుంటారు

⇒ మా గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూములు చాలా ఉన్నాయి వాటిలో రకరకాల పంటలను పండిస్తున్నారు. అలాగే కొన్ని వ్యవసాయ యోగ్యమైన పంట భూములను ఇతరులకు అమ్మడం, ప్లాట్లను చేయడం జరిగినది.

⇒ గ్రామ ఉమ్మడి భూములు మా యొక్క గ్రామంలో నేడు కనిపించడం లేదు

⇒ నివాస ప్రాంతాలు మా యొక్క గ్రామంలో అనేక రకాల నివాస ప్రాంతాలు ఉన్నాయి. మా ఊరు చాలా విశాలంగా ఉంటుంది

⇒ మొత్తం విస్తీర్ణం 1490 హెక్టార్లు.

⇒ ఈ విస్తీర్ణంలో ఎంతో మంది ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తున్నారు

## చారిత్రక అంశాలు:=

* గ్రామం ఎప్పుడు ఏర్పడింది? అప్పుడున్న ఊరు పేరు ఏమిటి? కాలానుగుణంగా ఏమైనా మార్పు వచ్చిందా?

⇒ మా యొక్క గ్రామం కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పడింది. అయితే అది ఎప్పుడు ఏర్పడింది అనే విషయం ఎవరికీ కూడా తెలియదు

⇒ అప్పుడున్న ఊరు పేరు మొలకలపల్లి. కానీ ఇప్పుడు మా గ్రామం యొక్క పేరు ములకలపల్లి.

⇒ ఇలా మారడం వలన గ్రామం అనేది ఏర్పడింది

⇒ కాలానుగుణంగా మా యొక్క గ్రామంలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం మా గ్రామంలో ఎక్కడకూడా ఇల్లు ఉండేవి కావు. నాటి కాలంలో గుడిసెలు, పెంకుటిల్లు ఉండేవి

1) జలవనరులు :-

* గ్రామానికి వున్న వాగులు :-

మా గ్రామానికి వున్న వాగు ఒకే ఒకటి వాగు ఉంది. దాని వల్ల రైతులకు చాలా సహాయకరంగా ఉంది. ఈ వాగు నీళ్ళను రైతులు పొలం మొక్క సాగుకు ఉపయోగిస్తున్నారు. దీని వలన పంటలు పండించడంలో ఎలాంటి సమస్యలు లేవు. మాకు దగ్గరనే క్రిష్ణనది ఉన్న కూడా త్రాగడానికి నీళ్ళు లేవు వేసవి కాలం వచ్చిందంటే నీటి కోసం మా గ్రామ ప్రజలు చాలా కష్ట పడతారు.

* నదులు :-

మాకు ఉన్న ఒకే ఒకటి ఏరు క్రిష్ణనది. దీని వలన మాకు చాలా లాభాలు ఉన్నాయి. చేపల పట్టడానికి కానీ, విద్యుత్ ఉత్పత్తికి కానీ, బట్టలను శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు. వ్యవసాయానికి ఇది ఎంతో ఉపయోగం ఉంటుంది అంటే క్రిష్ణనదికి దగ్గరగా ఉన్న పొలాలవారు మోటార్లు పెట్టి నది నుండి నీటిని సేకరిస్తారు. మా గ్రామంలో 12 సం॥ ఒకసారి క్రిష్ణనది పుష్కరాలను జరుపుకుంటారు.



* కాలువలు :-

=> మా గ్రామంలో ఎక్కువ శాతం పంటలు పండించడానికి మూలాధారం కాలువలు. వీటి ద్వారా రైతులు పంటలను సాగు చేయడం జరుగుతుంది. మాకు అనగా మా గ్రామానికి ఉన్న పెద్ద కాలువ నుండి నీరు పుష్కలంగా వస్తుంది. పంటలను విత్తనాల నుండి పంట కోత వరకు నీరు అనేది సంపూర్ణంగా లభిస్తాయి.

=> కాలువల కారణంగా మా గ్రామ రైతులు అనేక పంటలను పండించి దేశానికి అన్నమును అందిస్తున్నారు. ప్రతి ఒక్కరి ఆకలిని తీరుస్తున్నారు.

* చెరువులు, కుంటలు, బావులు, బోర్ బావులు :-

=> మా గ్రామంలో ఉన్న ఒకే ఒకటి చెరువు. అది గిరమాల చెరువు. దీనిని ఎక్కువగా తెలు కులం వారు ఎక్కువగా ఉపయోగించుకుంటారు.

=> వీరిలో చేపలు పట్టడం కానీ, చెరువును పట్టి చేపల పెంపకం చేసేవారు ఒకే ఒకరు

## 3. ఆర్థిక అంశాలు :-

మా గ్రామంలో వివిధ రకాలైన పంటలు పండిస్తారు. వరి, వేరుశెనగ, పత్తి, మిరపకాయ, వాటిని ఎక్కువగా పండిస్తారు. అలాగా ఆ పంటలు ఎక్కువగా ఆదాయం కలిగిన పంటను ఎక్కువగా పండించడం జరుగుతుంది. అలాగా మిగతా పంటను కాలానుగుణంగా పంటల తోటు బాటు వేయడం జరుగుతుంది.

మా ఊరిలో చాలా రకాముల వృత్తులు కలిగి ఉన్నారు ఆ వృత్తులు ఇప్పటి వరకు కొనసాగిస్తున్నారు. ఎరకాలి వాళ్ళు బుట్టలు అల్లడం గంపలు అల్లడం వాటిని కొనసాగించుకుంటు జీవనం సాగించుకుంటున్నారు. వడ్రంగి వాళ్ళు ఎద్దుల బండి చక్రము మరియు ఎద్దుల బండి సంబంధించినవి వాటికి వడ్రంగి వారు తయారు చేస్తారు. తెలుగునాలు వారి చెప్పు వ్యాపారు చేయడం ద్వారా దానిలో ఆదాయం తోటి జీవనం కొనసాగిస్తారు.

మా ఊరిలో విద్యుత్ సౌకర్యం లేనప్పుడు ఆ కాలంలో వ్యవసాయం చేసేవారు అప్పుడు కాలంలో ఎద్దులతో గూడాలతో ఉపయోగించి వ్యవసాయ పంటలు బావుల నుండి గుడ్డలను ఎద్దులకు కట్టి వాటిని కాలువలలో నింపి చేసే. అప్పుడు వ్యవసాయం పండించేవారు

మా ఊరిలో పాడి పశువులు, గొర్రెలు, బర్రెలు, ఆవులు, కోళ్ళ పెంపకం చాలా పెంచడం జరిగింది పంటలు పండిన తర్వాత, వాటి గొర్రెలు, బర్రెలు, ఆవులు, ఎక్కువగా పాలు ఇవ్వడం జరుగుతుంది. కోళ్ళు పెంపకంలో బాగా గుడిసెలో లాంటి వాటికి దానాలు మంచిగా పెంచడం

పాఠశాలలో విద్యుత్ సౌకర్యం ఎప్పుడు వచ్చిందంటే మేము చదువుకున్నప్పుడు 4 సంవత్సరాల క్రితంగా ఏర్పాటు చేయడం జరిగింది విద్యుత్ సౌకర్యం ఉన్నప్పుడు చాలా బాగుంది పిల్లలకు ఎండవేడి హానికరమైన విషయ పాఠాలు శ్రద్ధగా చదవడం జరిగింది.

మా ఊర్లో ప్రతి వీధిలను విద్యుత్ లైట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది మా ఊరి చాలా మంచి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది.

పాఠశాలలో విద్యుత్ సౌకర్యం వచ్చిన తరగతిగదులలో కలిగిన మంచి పరిణామాలు జరిగినాయి. అయినప్పటికీ ఇప్పుడు ఉన్న స్థితిగతులు ప్రతి రూమ్‌లో కూడా లైట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు సౌకర్యవంతమైనదిగా ఉన్నాయి.

మా గ్రామంలో తోటలు మామిడి తోట ఉంది ~~అక్క~~ తోట పండ్లు ఎక్కువగా పండుతాయి మరియు అక్కడ ~~[illegible]~~ తోటలు అక్కడ మంచిగా దిగుబడి ఇచ్చేదు జరుగుతుంటే మామిడి వ్యాపారం జరుగుతుంది. ~~[illegible]~~ అక్కడ మామిడి పండ్లను తన ~~[illegible]~~ మా గ్రామంలో వ్యాపారులు కూడా చేస్తారు. మరియు అది మా గ్రామంలో సర్కస్ వచ్చినప్పుడు మా గ్రామం వాళ్ళు వాళ్ళకు సహకరిస్తారు. మరియు సినిమాలు జరిగినప్పుడు మా గ్రామంలో లల చూడడం జరుగుతుంది

మా గ్రామంలో ప్రత్యేక పండుగ వచ్చేసి సంక్రాంతి, దసరా, దీపావళి, ఎయాక మొహరం మరి ప్రత్యేక పండుగలు ఉన్నాయి. అవి మా గ్రామంలో ఏ విధంగా ~~[illegible]~~ పండుగలు ప్రత్యేకంగా చేసుకుంటారు.

⇒ పూర్వం చదువుకున్న వారి సంఖ్య చాలా తక్కువ నేడు చదువుకున్న వారి సంఖ్య ఘననీయం గా పెరిగింది
⇒ గ్రామం యొక్క రూపురేఖలు అన్ని కూడా నేడు మారిపోయాయి.
⇒ రోడ్ల నిర్మాణం, నీళ్ళ ట్యాంకులు, పంపులు, పాఠశాలలు. గ్రామ పంచాయతీలు ఇలా నేడు పరిస్థితుల అనంతరం గ్రామంలో వచ్చిన మార్పులు

* ఆ ఊరికి ఆ పేరు రావడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయా?

⇒ ములకలపల్లి గ్రామానికి పేరు రావడానికి గల కారణం పూర్వం మా గ్రామంలో ములకలు ఎక్కువ గా ఉండటం వలన ఆ పేరు వచ్చింది అని అంటారు
⇒ మరో విధంగా చెప్పాలంటే పూర్వం మా గ్రామంలో 3 ఇండ్లు మాత్రమే ఉండేవి అయితే ఊరమ్మ అను దేవత ఊర్లో సంచరిస్తుండగా ఆ దేవత ముక్కుపుడక పడిపోయింది అని దానిని తీసింది ఆ 3 ఇండ్లను ములకలపల్లి అని నామకరణం చేసింది.
⇒ ఆ నాటి నుండి మా ఊరి పేరు ములకలపల్లిగా ప్రసిద్ధిచెందింది.

* మా ఊర్లో ఉన్న దేవాలయాలు - వాటి ప్రాముఖ్యత :=


⇒ మా ఊర్లో ఉన్న దేవాలయం

* శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం
* సుంకులమ్మ గుడి
* కట్టమ్మ గుడి
* ముత్యాలమ్మ తల్లి గుడి
* ఊరమ్మ గుడి
* గవ్వలమ్మ గుడి
* శివాలయం కలదు.

⇒ ఇవి మేము పుట్టక ముందు నుండి ఆ గ్రామంలో ఉన్నాయి. ఆ నాటి నుండి నేటి వరకు ఈ స-తులుగా ఉన్న దేవతలు పూజలను అందుకుంటూ ఉన్నారు
⇒ ప్రతి పండుగాకు ఈ అన్ని దేవాలయాలను ప్రజలందరూ సందర్శించుకుంటారు.

* మా ఊర్లో ఏమైనా శాసనాలు :=

⇒ మా ఊర్లో ఎటువంటి శాసనాలు లేవు. కేవలం. దేవాలయాలు మాత్రమే ఉన్నాయి



* పాడుబిల్లలు, పాత నిర్మాణాల అవశేషాలు:-

=> పాడుబిల్లలు నేటికి కొన్ని ఉన్నాయి అలాగే పాత నిర్మాణాలు కూడా ఉన్నాయి అవి:

* దేవాలయాలు
* గోడ్ల ద్వారాంకులు
* ఊరు బావులు
* బావిలు
* రాతులు.

=> ఈ విధమైన పాత నిర్మాణాలు మా గ్రామంలో ఉన్నాయి వాటి ఆనవాళ్లు చాలాగ
-వరకు ఉంది నేటికి కూడా అలానే ఉంది.

* మా గ్రామ ప్రజల జీవన విధానం ఎలా ఉంటుంది అనే విషయాలు:-

=> మా గ్రామ ప్రజలు జీవన విధానం. చాలా వరకు మా గ్రామ ప్రజలు వ్యవసాయాన్ని
అనుసరిస్తున్నారు.

=> కొంతమంది ప్రజలు వలసలు వెళ్ళి అక్కడ పనులను చేసుకుంటూ జీవనాన్ని వెళ్ళదీసుకుంటు
-న్నారు

=> కొంతమంది ప్రజలు వారి యొక్క కులవృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారు.

=> వ్యవసాయమే కాకుండా వివిధ రకాల పనులను కూడా చేసుకుంటూ జీవిస్తున్నారు

=> ప్రతి ఒక్కరు జీవనాన్ని ఎంతో స్వేచ్ఛగా, సామరస్యపూర్వకంగా, కలిసిమెలిసి జీవిస్తారు.
ఒకరి కష్టాన్ని మరొకరు తీర్చుకుంటారు.

=> ప్రతి విషయంలో అందరు కలిసిమెలిసి పాల్గొంటారు.

* సామాజిక వర్గాల సమాజీవనం ఎలా ఉన్నది. అనే విషయం:-

=> మా గ్రామంలో అన్ని వర్గాల వారు ఉన్నారు

=> చాకలి వారు నేటికి కూడా మా గ్రామంలో బట్టలు ఉతకడం చేస్తున్నారు.

=> తెలుగువారు చేపలు పట్టుతున్నారు

=> వడ్రంగి వారు సామానులు తయారు చేస్తున్నారు.

=> కుమ్మరి వారు కుండలను తయారు చేస్తున్నారు.

ఈ విధంగా వివిధ సామాజిక వర్గాల వారు వారి యొక్క సమాజీవనాన్ని ఎంతో
ప్రేమ, కష్టంతో నెట్టుకొని వస్తున్నారు. వీరు వారి యొక్క కులవృత్తులను చేస్తూ
-ఉండి వారి యొక్క జీవన శైలిని నేటికి కూడా మార్చిపోకుండా ముందుకు
నెట్టుకొస్తున్నారు.

ఆ నాటి సంస్కృతిని నేటికి కూడా ఈ తరం ఉన్న గ్రామ ప్రజలు పా
-టిస్తున్నారు ఇలాంటి వారి యొక్క సమాజీవనాన్ని నేటికి కొనసాగిస్తున్నా
-రు.

సంక్రాంతి:- మా గ్రామంలో సంక్రాంతి పండుగ అనాది రైతు పండుగ మా గ్రామం
లో పంటలను బాగా పండిస్తారు ఈ పండుగకు ప్రత్యేకత ఉంది అది
ఈ పండుగకు భోగి మంటలు వేయడం జరుగుతుంది. ఉదయమున పండుగ
ముందు నెల రోజులుగా గ్రామంలో జరుగుతుంది ఈ పండుగకు ముగ్గులు వేసి
వాటి మధ్య గొబ్బెమ్మలు పెడతారు. వాటి పూజ చేయడం ఒక పండుగ.
సంక్రాంతి పండుగ ప్రత్యేక వంటలు చేస్తారు. మరియు గాలి పటాలు మరియు
గంగిరెద్దులు ఆడించడం జరుగుతుంది.

దసరా పండుగ :- చెడుమీద మంచి సాధించిన విజయంగా దీనిని విజయ
దశమి అని అంటారు. ఈ పండుగకు ముందు కార్తీకము పండుగనాడు
అందరు తల స్నానం చేసి బంగారానికి వెళ్ళడం జరుగుతుంది ఆ బంగారాన్ని
తీసుకొన్ని ప్రతి ఇంటి దగ్గర పెద్ద పెద్దల దగ్గర ఆశీర్వాదం పొందడం జరుగుతుంది
కొత్త బట్టలు ధరించడం జరుగుతుంది పిండి వంటలు తో చేసికొన్ని తింటారు.

దీపావళి :- దీపావళి పండుగ అంటే మా గ్రామంలో నరకాసురుని
సత్యభామ సంహరించినప్పుడు మా గ్రామంలో పండుగ ముందునాడు కావడం
ఆ రోజు దీపావళి పండుగ అంటారు టపాకాయలు కాల్చడం జరుగుతుంది
మా గ్రామంలో అందరు

మా ఊరి గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వారు వృద్ధులు, రాజులు
నాయకులు ఉన్నటువంటి వారు ఎవరు లేరు చరిత్ర గురించి చెప్పేవారు ఎవరు
సమాచారం లేదు.

గ్రామంగా మా గ్రామంలో పరిశుభ్రత అప్పుడు కాలంలో ఎటువంటి వ్యర్థ పదార్థాలు మరియు ఎటువంటి కాలుష్యం లేదు మా గ్రామంలో అప్పుడు కాలంలో ప్లాస్టిక్ ~~[illegible]~~ పదార్థాలు ఉండేవి కావు.

మా గ్రామంలో ఇప్పుడు కాలంలో ప్లాస్టిక్ పదార్థాల వల్ల నిరంతరంగా ఎక్కువగా ఉండటం వల్ల ప్లాస్టిక్ వల్ల చాలా ఇబ్బందులు కొన్నవాటిని అని ~~[illegible]~~ మా గ్రామంలో ప్రత్యక్షంగా చెత్త బండి ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలపై చెత్త గురించి తెలియజేయడం జరిగింది.

మా గ్రామంలో వృత్తులు ~~[illegible]~~ చాకలి వారు బట్టలు ఉతకటం. మరియు కుమ్మరి వారు మట్టితో కుండలు తయారు చేస్తారు. వడ్రంగి వాళ్ళ బండి చక్రములు తయారు చేయడం జరుగుతుంది. తెలుగువారు చాపలి ~~[illegible]~~ వ్యాపారం చేయడం జరిగింది అందరికీ వచ్చిన సంపాదించి వృత్తులు రకాలుగా ఉన్నాయి.

~~[illegible]~~ మా ఊరి గ్రామంలో జీవనం విధానం అప్పటికి ఇప్పటికి మంచిగా ఆన మారుతున్నదానికి మంచి నీరు త్రాగడాని అందించడం అలాగా మా గ్రామంలో కనీస అవసరాలు బట్టలు, నలుగు వంట మా ఊరిలో ~~[illegible]~~ బాగా బాగుంటుంది.

## తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం :-

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయం మా గ్రామంలో ఉద్యమాలు జరిగాయి కాని మా గ్రామ ప్రజలకు ఆ విషయాలు ఎలాంటి అవగాహన లేదు. పూర్వం మా పూర్వీకులు ఆ ఉద్యమంలో పాల్గొని ఉండి ఉంటారు ఆ విషయాలు నేటికి ఎవరికి కూడా తెలియదు.

తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు :-

=> ఇండ్ల నిర్మాణం
=> రోడ్ల నిర్మాణం
=> నీళ్ళ ట్యాంకులు
=> గ్రామ పంచాయతీలు
=> మిషన్ భగీరథ ఇంటింటి కొళాయి
=> నది ప్రవాహాలు
=> పండుగలు

ఇలా ఎన్నో మార్పులు మా గ్రామంలో వచ్చాయి తెలంగాణ జూన్,02 2014 న వచ్చింది. అంటే దాదాపు 8 సం॥ పూర్తయింది. ఇప్పటి వరకు మా గ్రామంలో చాలా మార్పులు వచ్చాయి.

మా గ్రామ ప్రజలు తెలంగాణ సాయుధ పోరాటం పాల్గొనలేదు కాని. కొలువుల ఉద్యోగాల బిల్లు కోసం ఎంతో మంది మా గ్రామస్థులు పాల్గొన్నారు. అందులో నేను కూడా పాల్గొన్నాను.

=> తెలంగాణ వచ్చిన తర్వాత మా ఊర్లోనే కాదు ప్రతి గ్రామంలో వయో వృద్ధులకు పింఛను 2000/- ఇచ్చారు
=> కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కు 1,00,116/- ఇచ్చారు
=> ఆడపిల్ల పుడితే 13,000/-, మగ పిల్లవాడు పుడితే 12,000/- ఇచ్చారు
=> రైతు భీమా, రైతు బంధుకు 5 లక్షలు ఇచ్చారు

ఇలా ఎన్నో పథకాలను మా గ్రామానికే కాదు ప్రతి గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ఇలాంటి పథకాలను అందుకొని మా గ్రామం సస్యశ్యామలం అయింది.

"ఇదే మా గ్రామ చరిత్ర"

## 5. సంస్కృతి అంశాలు :-

మా గ్రామాని ఆటలు అనేది కబడ్డీ, వాలీబాల్, మరియు ఆటలు బాగా ఆడటం జరుగుతుంది ఎక్కువగా బాలల టోర్నమెంట్‌లు మరియు పాల్గొనడం జరిగింది కబడ్డీ క్రీడలు వాళ్ళసి గ్రామంలో నిర్వహించడం జరిగింది వాటి మా గ్రామ ఆటలు, గెలవడం ఆడటం జరిగింది.

మా గ్రామంలో జాతరలు జరుగుతాయి ఎల్లమ్మ పండుగ జాతర ముఖ్యంగా జా ఆ జరుగుతుంటాయి ఉంటాయి మా ఊరిలో జాతరలు జరుపుతారు పండుగ సందర్భం మరియు మాత్రమే.

మా ఊరి గ్రామంలో కవి పండితులు ఎవరుఅంటేవారు లేరు. రచనలు అంటే/ ఆయుర్వేదం రచనలు తాళపత్రాలు మరియు గ్రంథాలు ఎవరు లేరు

మా ఊరి గ్రామంలో అక్షరాస్యులు ఎక్కువగా ఉన్నారు వారు అదే విధంగా చదువుతున్నారు వారు పట్నాలలో చదువుకొని వేరే ప్రాంతాలలో వెళ్ళి చదవడం జరిగింది. అయితే చదువుకొన్న చాలా కాలంలో

మా ఊరి గ్రామంలో నిరక్షరాస్యులు చాలా తక్కువ ఉన్నారు అదే కాకుండా ఆ కాలంలో చదువుకోవడం చాలా కష్టంగా ఉండేవాళ్ళు వారు పిల్లలను పని చేసుకొనేవారు పిల్లలు చదువుపై ఆసక్తి పెరిగేవారు కాదు. ముఖ్యంగా నిరక్షరాస్యత చదువు పై ఎక్కువగా ఉంది వారు ఎక్కువగా ఉద్యోగం రాకపోవడం వలన వాళ్ళ వెనకబడటం జరుగుతుంది

# భౌగోళిక నైసర్గిక స్వరూపం

## i) జలవనరులు

గ్రామానికి వున్న వాగులు, ఏర్లు, కాలువలు, చెరువులు, కుంటలు, బావులు, బోర్ బావులు.

⇒ ములకలపల్లి గ్రామానికి చెందిన జలవనరులు చాలా అధిక మొత్తములో ఉన్నాయి.

→ అలాగే గ్రామానికి చెందిన ఒక చెరువు. అలాగే అక్కడ కృష్ణనది కూడా ప్రవహిస్తుంది.

→ మా గ్రామంలోని చెరువు పేరు ఘోసమ్మ చెరువు అని పిలువబడుతుంది.

→ మా గ్రామంలో కృష్ణ నది ప్రవహిస్తుంది. ఆ నీటి ద్వారా చాలా మంది రైతులు చెరుకును మరియు వరిని పండిస్తున్నారు.

మా గ్రామానికి జమ్మిచేడు రిజర్వాయర్ నుండి ఒక కాలువ ద్వారా నీరు రావడం జరుగుతుంది. ఆ నీటిని అక్కడి రైతులు వరి మరియు మిరప మరియు పత్తి చేను కోసం వాడుతున్నారు. ఆ చెరువు అలా వచ్చిన కాలువ నీరు చెరువులో కలుస్తుంది. ఆ చెరువు చుట్టు ప్రక్కన ఉన్న పొలం రైతులు ఆ నీటిని మోటార్ సహాయంతో వాడుకుంటారు. రైతులు ఈ నీటిని వాడుకొని ఒకే సంవత్సరంలో రెండు పంటలు పండిస్తారు. మరియు మిగిలిన నీరు చెరువుకు ఉన్న తూము ద్వారా కాలువ రూపంలో కృష్ణనదిలో కలవడం జరుగుతుంది. డీసిల్ పాటు బావులు మరియు చాలా బోర్లు ద్వారా వ్యవసాయం చేయడం జరుగుతుంది.

ములకలపల్లిలో వర్షాధార వ్యవసాయం కంటే చెరువు మరియు కాల్వల ద్వారానే ఆధారపడి వ్యవసాయం చేయడం జరుగుతుందని చెప్పవచ్చు.

ముఖ్యంగా కాల్వపై అనేక పంట భూములు ఆధారపడి వ్యవసాయం చేయడం జరుగుతుంది.

ఈ కాల్వల పెద్ద కాల్వ నుంచి ఒకటి చిన్న కాల్వలోనికి తీసుకొచ్చిన్న
దీనిని ద్వారా కూడా అనేక భూములు వ్యవసాయంచే కొనసాగిస్తున్నారు
అనవచ్చు. ముఖ్యంగా , బోర్లు ఎక్కువ అని చెప్పవచ్చు.

ఎందుకంటే వ్యవసాయ బావులు మరియు చెరువులపై అధిక జనాభా
వీటిపై ఆధారపడి వ్యవసాయం చేయడం వలన మరియు జలవనరులు
నీటి కాలం ఎక్కువగా ఉండటంవల్ల ఎక్కువగా బురదనేలలో ఎక్కువగా
ఉండటంవల్లనే మా గ్రామానికి ఎక్కువగా బోరులు అవసరం లేదు.

గ్రామానికి ఉన్న చెల్కా భూములు గ్రామ శివారు ప్రకారం వరి
మరియు ప్రత్తి మరియు చిరు ధాన్యాలు అయిన కందులు, రాగులు
మరియు ఆకుకూరలు వంటి వాటిని ఎక్కువగా పండిస్తారు.

బావుల సంఖ్య అనేకం. మా గ్రామంలో బావులు చాలా ఉన్నవి.
అందులో కొన్ని ప్రాచీనమైనవి కలవు. మరియు ఆ బావులలో
నాగపాములు కలవు. అవి చాలా విషపూరితమైనవి. అన్ని పాటిలో
ప్రజలు అంటున్నారు. మా గ్రామంలో బావులు నుండి నీటిని
తోడుకుని వాడుతారు. వాటిని సేవరు బావి అని పిలుస్తారు.
చెరువుల నుండి బావుల నుండి పంట పొలాలకు నీటిని అందించడం
జరిగింది.

మా గ్రామంలో రెండు కుంటలు కలవు. అవి బాపనకుంట,
బొందల కుంట కలవు. వీటిలో చేపలను పెంచుతారు. మరియు వీటి
నుండి నీటిని సాగు భూమి కోసం వాడుకుంటారు.
మా గ్రామంలో చెరువులలో చేపలు పెంచడం మరియు వాటి
నుండి లాభాలను ఆర్జించడం జరుగుతుంది. ఆ చేపలను కేవలం
తెనుగు అనే కులానికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే నిర్వహిస్తారు.

మా గ్రామంలో మంచి నీరు త్రాగడానికి మా గ్రామ
పెద్దలు, సర్పంచు అందరూ కలిసి బోరింగ్ లను వేయించారు.
మా గ్రామంలో 3 బోరింగ్లు కలవు. వీటి నుండి మా గ్రామ

ప్రజలు మంచి నీటిని తీసుకొని వెళ్ళి త్రాగేవారు.

మా గ్రామంలో రెండు కాలువలు కలవు. అవి 1) పెద్దకాలువ మరియు 2) చిన్నకాలువలు.

1) పెద్దకాలువ ద్వారా మా గ్రామంలో చాలా వరకు పంట కోసం నీటిని వాడుకొంటున్నారు.

2) చిన్న కాలువ ద్వారా నీటిని వరి పొలాలు మరియు గ్రామంలోని ప్రజలు బట్టలు ఉతకడానికి వాడుకొంటున్నారు.

ఈ విధంగా మా గ్రామంలో జల వనరులను వాడుకొంటున్నారు.

(ii) వనరులు :-

వనరులు మా గ్రామంలో

కొండలు :- ములకలపల్లి గ్రామంలో అనంతప్ప మరియు యెండియాటిరాయు మరియు టుంప్లయ్య కొండ అని కొన్ని కొండలు గుట్టలు కలవు. మరియు గుట్టలు కూడా చాలా ఉన్నవి.

వనరులు మానవుని అవసరాలను తీర్చేవి. వనరుల ప్రకారంగ పోతే మా గ్రామంలో కొండలు, గుట్టలు వంటి వనరులు కనిపిస్తాయి. మా గ్రామంలో మేకలు మరియు గొర్రెలు, బర్రెలు వంటి వాటి మేత కోసం గ్రామస్తులు కొండలు, గుట్టలు వినియోగించుకుంటున్నారు. గ్రామంలో అడవులు వంటి వనరులు లేవు. వ్యవసాయ భూములు లేవు, మిగిలిన బంజర భూములు, గ్రామ - ఉమ్మడి భూములు చాలా తక్కువ అని చెప్పవచ్చు.

గ్రామానికి సంబంధించిన కొంత మంది రైతులకు అప్పటి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కేటాయించడం జరిగింది. కాని ఆ భూములు వాటిని గిరిజనులకు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ భూమిలో వ్యవసాయం చేస్తూ పంటలు పండిస్తూ భూమిని కాపాడుతూ అలాగే వ్యవసాయానికి సంబంధమైన అనుభూతి కల్పించారు. వ్యవసాయానికి చెందిన భూములు ఎన్నో ఉన్నాయి. అందులో ఒక్కొక్కరికి

ఒక చోటు నుండి మరొక వైపు భూమి సాగు చేయటం జరుగుతుంది. అలాగే వ్యవసాయ యోగ్యమైన భూమి ప్రతి ఒకరికి 1/2 భూమి లభ్యత ఉంటుంది.

**నివాస ప్రాంతాలు:** గ్రామంలో నివసించే విధానం అలాగే వాళ్ళ ప్రాంతాలు ఎంతో విశిష్టంగా ఉంటును. అక్కడ ప్రజలు ఒకొకరు విధంగా ఉండటం ఒకొకరి వీధిలో మనుషులు ఎంతో పద్ధతిగా మరియు సాంప్రదాయంగా ఉంటారు. ప్రజల జీవన జీవనం మరియు ఇళ్ళు చాలా వరకు పాత కాలం నాటివి మరియు కొన్ని ఇందిరమ్మ పథకం కింద ఇవ్వటం జరిగింది. మరియు గ్రామంలో అనేక రకాలైన కులాలు మరియు మతాల వారు కలరు. మాదిగ, తెనుగు, రెడ్డి, బోయ, చాకలి, కమ్మరి, ముస్లిం, వడ్రంగి వంటి కులాలు కలవు. మరియు మా గ్రామంలో ప్రతి ఒకరి కులంకు ఒకరి వీధి ఉంది. అన్ని కులాలు మరియు మతాల ప్రజలు కలిసి జీవిస్తున్నారు.

మా గ్రామంలో ప్రజల జీవనశైలి చాలా ప్రత్యేకమైనది. పిల్లలు బడికి చదువుకోవడానికి వెళ్తారు. పెద్దలు పనికి వెళతారు. మా ములకలపల్లి గ్రామంలో ప్రజలు అందరూ కలిసి ఒకే పొలంలో పనికి మరొకరు వెళతారు.

మరియు పిల్లల కోసం మా గ్రామంలో ప్రాథమిక విద్యాలయం ఉంది. అందులో 5 వ తరగతి వరకు ఉంది. తర్వాత బస్సు సహాయంతో మా గ్రామం నుండి 5 Km దూరంలో ఉన్న గద్వాల జిల్లాలో ఉన్న సర్కార్ బడులలో మరియు ప్రైవేటు బడులలో ఉన్నత విద్యను మరియు ఐటిఐ డిగ్రీ మరియు పై చదువులు చదువుకుంటున్నారు. మా గ్రామంలో ప్రజల నివాస ప్రాంతాలు చాలా పరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ అక్కడ గుడిసెలు కనబడుతాయి. చాలా వరకు కాంక్రీటు ఇళ్ళు మాత్రమే ఉన్నాయి.

## సామాజిక అంశాలు:-

### 1) గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య ఉండే అనుబంధాలు:

⇒ మన గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య ఉండే అను-బంధాలు ఎంతో ఉండటం జరిగింది. అలాగే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా భేదం చూపడం జరుగుతుంది.

మా గ్రామంలో రెడ్డి అనే కులానికి చెందిన వ్యక్తులు అధికంగా ఉన్నారు. వారు ధనికులు మరియు వ్యవసాయం మరియు పశుసంపద అధికంగా ఉంది. వారు మా గ్రామంలో పూర్వం మా పూర్వీకులను మానసికంగా మరియు శారీరకంగా చాలా హింసించేవారు.

మరియు వారు గ్రామంలోని నిమ్న జాతియులను ఇంటిలోనికి సైతం రానివ్వలేదు. మరియు వారికి మంచి నీటి బావులకి గ్రామంలో జరిగే ఏదైనా దైవ కార్యక్రమాల గుడిలోకి ప్రవేశం లేదు. కాపు వర్గానికి చెందిన వ్యక్తులే ప్రముఖపాత్ర వహిస్తున్నారు. మొదటి స్థానం వారే తీసుకున్నారు. మా గ్రామంలో కులాంతర వివాహాలు జరగటం లేదు. అలా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు కాని వారికి కులం మరియు మతం అడ్డు తగులుతున్నాయి. మన పల్లెలలో ప్రస్తుతం ఎలాంటి కుల మత భేదాలు లేకుండా జీవిస్తున్నారని చెప్పవచ్చు.

మాదిగ, కాపు, చాకలి, తెనుగు, కుమ్మరి మరియు అన్ని అగ్రకులాల వారు పొలం పనుల్లో కూడా, సమానంగా ఒకరి పొలాన్నికి ఒకరు వచ్చి పనులు మరియు కూలీలకు పోవటం జరుగుతుంది.

ఊరిలో ఇప్పుడు రెడ్ల ఆధీనంలో లేదని చెప్పవచ్చు. మా గ్రామానికి అందరూ కలిసి బోరింగ్‌లు మరియు కుళాయిలు కల్పి. ఒకచోట అన్ని కులాల మరియు మతాల వారు నీటిని తీసుకోవటం జరుగుతుంది. ప్రతి ఒకరు కలిసి మెలిసి శుభకార్యాలు మరియు గుడిలో ఏ సందర్భంలో పండుగలు అందరూ కలిసి పాల్గొంటారు మరియు ఆనందంగా గడుపుతారు.

iii) వివిధ సామాజిక వర్గాల మధ్య, పలకరింపులు ఆప్యాయతలు

మా గ్రామంలో సామాజిక వర్గాల మధ్య పలకరింపులు, ఆప్యాయతలు చాలా బాగా ఉన్నవి. మరియు మా ములిగలపల్లి గ్రామంలో ప్రజలు వరుసలతో పిలుచుకుంటారు. కులం మరియు మతం లు వేరైన వారిని వరుసలతో పిలుచుకొంటారు వారు పిన్ని, పెద్దమ్మ, పెద్దనాన్న అక్క, చెల్లి, అన్న అని వరుసలతో పిలుచుకుంటారు.

అందరూ సమానం అందరూ కలిసి పండుగలను జరుపుకుంటారు.

వ్యవసాయం లో పంటలు విషయాల్లో ఒకరు ఇంకొకరికి సలహాలు తీసుకుంటారు. ఒకరికి ఒకరు డబ్బు సహాయం చేసుకుంటారు. కొందరు రైతులకు డబ్బును వడ్డీగా ఇస్తారు. గ్రామంలో ఎవ్వరి ఇంట్లో అయిన ఏ శుభకార్యం జరిగిన గ్రామంలోని అందరిని వాళ్ళ ఇంటికి పిలుస్తారు. మరియు గ్రామస్తులు కూడా అందరూ పాల్గొని వాటిని విజయవంతం చేస్తారు. మా గ్రామంలో ఆటపాటలు మరియు గ్రామంలో జాతరలు మరియు పండుగలు అందరూ కలిసి చేస్తారు. మా ములిగలపల్లి గ్రామంలో ఎప్పుడైనా ఎటువంటి సమస్యలు వస్తే వాటిని అందరూ కలిసి గ్రామ పెద్దల సమక్షంలో వాటిని పరిష్కరించుకుంటారు. మా గ్రామంలో పండుగల సమయంలో అన్ని మతాల ప్రజలు వారి పిల్లలు మరియు చుట్టాలు అందరూ పాల్గొంటారు. మా గ్రామంలో ప్రజలు ఒకరి వద్ద ఒకరు ఆహార ధాన్యాలు మరియు కూరలు వంటి వాటిని తీసుకుంటూ ఉంటారు.

గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు వారి మొదటి చేతి వృత్తులను కొనసాగిస్తున్నారు. మరియు అందరూ వ్యవసాయం మరియు కుటీర పరిశ్రమలు అయిన వడ్రంగి, కుమ్మరి మరియు స్త్రీలు విస్తరాలు కుట్టడం మరియు చేతి కుట్లు, అల్లికలు వంటివి చేస్తుంటారు. గ్రామంలో అందరూ స్త్రీలకు బట్టలు కుట్టడం జరుగుతుంది. పండుగల సమయంలో ఒకరి ఇంట్లో ఇంకొకరు భోజనాలు చేయడం జరుగుతుంది. మా గ్రామంలో ప్రజలు అనురాగంగా కలిసి ఉన్నారు.